క్లుప్తంగా

మునగాల మండల వ్యవసాయ అధికారి బదిలీ

మునగాల : మునగాల మండల వ్యవసాయ అధికారిగా దాదాపు పది సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించిన బాణోతు అనిల్‌కుమార్ బదిలీ అయ్యారు. ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో ఆయన పెన్‌పహాడ్ మండలానికి బదిలీ కావడంతో శుక్రవారం విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ఈయన స్థానంలో గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించి ప్రస్తుతం కోదాడలో టెక్నికల్ ఏఓగా విధులు నిర్వర్తిస్తున్న బుంగా రాజు బదిలీపై మునగాలకు వచ్చారు. శుక్రవారం రాజు కోదాడ ఏడీఏ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

చిలుకూరు వాసికి డాక్టరేట్


జానిపాషా

చిలుకూరు : మండలం కేంద్రానికి చెందిన షేక్ జానిపాషా ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రం విభాగంలో ఆచార్య బి.సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో 'ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ ముస్లిం మైనారిటీ -ఏ స్టడీ'అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఆయనకు డాక్టరేట్ పట్టా లభించినట్లు ఆయన తెలిపారు. జానిపాషా ప్రస్తుతం సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. కాగా, 2022లో జానిపాషా రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును సైతం అందుకున్నారు. ఈ సందర్భంగా జానిపాషాను ఆయన కుటుంబసభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు


ప్రోత్సాహకాలు అందజేస్తున్న దాత, హెచ్‌ఎం

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు శుక్రవారం దాత నాయుడులక్ష్మయ్యలు రూ.15వేల నగదు ప్రోత్సాహకాన్ని హెచ్‌ఎం పిచ్చయ్యగౌడ్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో చింతల వెంకటనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం


సీమంతం నిర్వహిస్తున్న టీచర్, మహిళలు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రం- 1లో శుక్రవారం నూకపంగు దివ్య అనే గర్భిణికి ఘనంగా సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుధారాణి, ఆయా ఎల్లమ్మ, ఆశా వర్కర్ జిల్లేపల్లి మంగమ్మ, వీపీఓ మాదాసు భాగ్యమ్మ, నాగయ్య దంపతులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

ఎల్-5 కాలువకు సాగు నీరేదీ!


ఎల్- 5 మైనర్ కాలువ

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి మేజర్ కాలువకు అధికారులు పుష్కలంగా సాగునీరు విడుదల చేశారు. అయినా బక్కమంతులగూడెం, చౌటపల్లి, ఎర్రగట్టు గ్రామాల్లో సుమారు 300 ఎకరాల భూములకు సాగు నీరందించే ఎల్- 5 మైనర్ కాలువకు నేటికీ చుక్కనీరు విడుదల చేయలేదు. దీంతో కాలువ పరిధిలో నార్లు పెరిగి ముదిరిపోతున్నాయని, మగ్దుంనగర్ వద్ద ఎల్-5 మైనర్ కాలువకు వెంటనే రైతులు గోవిందరెడ్డి, శ్రీనివాస్, సైదులు, వెంకటరెడ్డి, సత్యంలు శుక్రవారం కోరారు.

ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

గరిడేపల్లి : ఓపెన్ ఇంటర్‌లో చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని స్కూల్ కోఆర్డినేటర్, ఎంఈఓ చత్రునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ 6304949238 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లో ఆగస్టు 21న నిర్వహించ తలపెట్టిన టీఎంజేఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆ సంఘం నాయకులు శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సోమన్న, రామయ్య, నాగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం


చిలుకూరు : బేతవోలులో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు


నేరేడుచర్ల : శివాలయంలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

హుజూర్‌నగర్ : శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం పురస్కరించుకుని హుజూర్‌నగర్‌లో మహిళలు తమ గృహాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి చీరా, సారె, పూలు, గాజులు, పసుపు, కుంకుమ, నైవేద్యం సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ శ్రీవేణుగోపాల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కందాల గిరిధరాచార్యులు, ఈఓ లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీష్‌చార్యులు, ప్రదీప్‌శర్మ, కార్యదర్శి గిరిజాకుమారి, గోపాలం, గురువయ్య, రామస్వామి, యలమంచమ్మ, ఉషారాణి, అనసూర్యమ్మ, సక్కుబాయమ్మ, తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి : శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా మండల వ్యాప్తంగా మహిళలు వరలక్ష్మీ వ్రతం జరుపుకున్నారు. గరిడేపల్లి, కీతవారిగూడెం, రాయినిగూడెం, కల్మలచెరువు, పొనుగోడుతో పాటు పలు గ్రామల్లోని ఆలయాల్లో వరలక్ష్మి వ్రతం, ప్రత్యేక పూజలు చేశారు.

నేరేడుచర్ల : శ్రావణ శుక్రవారం సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో సాముహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

మఠంపల్లి : శ్రావణ శుక్రవారం సందర్భంగా మఠంపల్లి మండల కేంద్రంలోని శ్రీకనకదుర్గాదేవి ఆలయంలో మహిళలు ఘనంగా సామూహిక వరలక్ష్మీ దేవి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తిశాస్త్రి, శైలజ దంపతులు, మహిళలు పాల్గొన్నారు.

చిలుకూరు : శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా చిలుకూరు మండలంలోని ఆయా గ్రామాల్లో గల దేవాలయాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతం, పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బేతవోలులో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో, చిలుకూరు అభయాంజనేయస్వామి, వీరాంజనేయస్వామి ఆలయాల్లో వరలక్ష్మి వ్రతం చేశారు. మహిళలు ఇళ్లలోనూ వరలక్ష్మి వ్రతం పాటించారు.

మునగాల : శ్రావణమాస శుక్రవారం సందర్భంగా మునగాలలో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తూముల వీరస్వామి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని శ్రీవెంకటకనకదుర్గ దేవాలయంలో ఆలయ పూజారి కందాళ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.


హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో..


మఠంపల్లి : కనకదుర్గ ఆలయంలో..


మునగాల : శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో..


గరిడేపల్లి : వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి


మునగాల : పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులను పరామర్శిస్తున్న అధికారులు

మునగాల : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మునగాల మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టినట్లు ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.అంజనేయులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో వైద్యారోగ్య శాఖ, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. పలు ఇళ్లల్లో నీటినిల్వలను తొలగించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి.చంద్రశేఖర్, ఆశా వర్కర్లు, వైద్యారోగ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : నీటి పారే సౌకర్యం లేనిచోట ఇంకుడు గుంతల నిర్మాణానికి సత్వరమే చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గిరిబాబు పంచాయతీ కార్యదర్శికి సూచించారు. మండలంలోని గోపాలపురంలో ఇటీవల విష జ్వరాల బారిన పడిన బాధితులను మండల వైద్యాధికారిణి డాక్టర్ కళ్యాణితో కలిసి ఆయన శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామంలో నీరు నిల్వ ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని ఆదేశించారు. అనంతరం డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచి, చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ జగదీష్, పిహెచ్‌ఎన్ నూర్జహాన్, కార్యదర్శి బాల్దూరి ఇందిరా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను ఉరితీయాలి

నేరేడుచర్ల : కోల్‌కతాలో గల ఆర్‌జీకార్ ప్రభుత్వ వైద్యశాలలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులకు అరెస్ట్ చేసి ఉరితీయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి బీజేపీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా శ్రీలతారెడ్డి, నేరేడుచర్ల పీహెచ్‌సీ డాక్టర్ నాగిని మాట్లాడారు. డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ప్రభుత్వాలు డాక్టర్లకు రక్షణ కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి శ్రీలత, సునిత, శిరీష, రాంబాయి, నాగేంద్ర, విజయ, సుశీల తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నల్లా భూపాల్‌రెడ్డి


భూపాల్‌రెడ్డికి స్వీట్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

అనంతగిరి : బీఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల నూతన అధ్యక్షుడిగా చనుపల్లి గ్రామానికి చెందిన నల్లా భూపాల్‌రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం కోదాడ పరిధిలోని దుర్గాపురం వద్ద కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయనను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

'చలో హైదరాబాద్' వాల్ పోస్టర్ విడుదల


వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం నేరేడుచర్లలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాస్‌లైన్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వాసా పల్లయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, నాయకులు వాసా కరుణాకర్, చందనబోయిన లక్ష్మి, సయ్యద్ రేష్మా, నాగేంద్ర, విజయ్, రజాక్, కోటేష్, జానకమ్మ, సైదులు, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా ఫీవర్ సర్వే


పెదవీడులో ఫీవర్ సర్వే చేస్తున్న వైద్యాధికారి సుధాకర్‌నాయక్, వైద్యసిబ్బంది

మఠంపల్లి : మండలంలోని పెదవీడు, బీల్యానాయక్‌తండా, చౌటపల్లి, అవిరేణికుంటతండా, మంచ్యాతండా తదితర గ్రామాల్లో శుక్రవారం వైద్య సిబ్బంది ఫీవర్ సర్వేను ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా పెదవీడులో ఫీవర్ సర్వేలో మండల వైద్యాధికారి సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు. దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, పుణ్యేశ్వరి, సరిత, కిషన్, రాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అక్టోబర్‌లో మహా రుద్రాభిషేకం

హుజూర్‌నగర్ : లోకకల్యాణార్థం హుజూర్‌నగర్‌లో నాగ సాధువులచే పరమేశ్వరునికి మహా రుద్రాభిషేక కార్యక్రమాన్ని అక్టోబర్ 27న నిర్వహించ తలపెట్టినట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని వారు కోరారు.


షీటీంపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ అజయ్‌కుమార్

నడిగూడెం : జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం షీ టీంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. మహిళల భద్రత, రక్షణ, మత్తు పదార్థాలు, టీసేఫ్ యాప్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పవద్దన్నారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, భరోసా నిర్వాహకులు మౌనిక, కిరణ్మయి, పాఠశాల ప్రత్యేక అధికారి వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయ రికార్డు అసిస్టెంట్ మృతి


కొమ్మనబోయిన ఉపేందర్ (ఫైల్)

మఠంపల్లి : హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయ రికార్డు అసిస్టెంట్, మఠంపల్లి మండలంలోని కిందితండాకు చెందిన కొమ్మరబోయిన ఉపేందర్ (40) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం కిందితండాలో ఉపేందర్ మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, మాజీ జెడ్పీటీసీ భూక్యా నీలామంజీనాయక్‌లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం ఉపేందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు తులసీరామ్‌నాయక్, మాళోతు నాగు, మాళోతు జ్యోతిశ్రీను, ప్రేమ్‌కుమార్, వీరన్న, ఆంజనేయులు, మాంగూ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు దుస్తులు పంపిణీ

మునగాల : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త లకుమారపు వరప్రసాద్ తన సతీమణి స్వర్గీయ రత్నమాల జ్ఞాపకార్థం అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తన నివాసంలో పలువురు వ్యవసాయ కూలీలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగరాజు దంపతులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఎల్-27 లిఫ్ట్‌కు మరమ్మతులు చేపట్టాలి


మరమ్మతులకు గురైన ఎల్-27 లిఫ్ట్

నేరేడుచర్ల : సాగర్ ఎడమ కాలువపై గల ఎల్- 27 ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు కోరారు. శుక్రవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లిఫ్ట్ మరమ్మతులకు గురికావడంతో ఈ లిఫ్ట్ పరిధిలోని బక్కయ్యగూడెం, మేడారం, గరిడేపల్లి మండలంలోని ఎర్రకుంట, గడ్డిపల్లి, మర్రికుంట, పెన్‌పహాడ్ మండలంలోని దూపాడు, లింగాల గ్రామాలకు నీరందక నారుమళ్లు ఎండిపోతున్నాయని తెలిపారు. నాటేసిన పొలాలను నీరందక ఆరిపోతున్నాయని పేర్కొన్నారు. లిఫ్ట్‌కు మరమ్మతులు చేపట్టాలని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పెడచెవిన పెట్టుతున్నారని ఆరోపించారు. భారీనీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పందించి లిఫ్ట్‌కు మరమ్మతులు చేయించి చెరువులు, కుంటలు నింపాలని కోరారు. 48 గంటల్లో లిఫ్ట్‌కు మరమ్మతులు చేపట్టకపోతే రైతులకు కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

జానకీనగర్‌లో వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది


దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

చిలుకూరు : మండలంలోని జానకీనగర్‌లో విష జ్వరాలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండడంతో శుక్రవారం సాక్షి దినపత్రికలో 'మంచం పట్టిన జానకీనగర్'అనే శీర్షికతో వచ్చిన కథనానికి వైద్యారోగ్యశాఖ అధికారులు స్పందించారు. శుక్రవారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి రక్త పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఇంటింటికి దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. అదేవిధంగా గ్రామాన్ని తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ

సాక్షి ఎఫెక్ట్..

గిరిబాబులు పరిశీలించారు. పారిశుద్ధ్యంపై తీసుకోవాల్సిన చర్యలపై జీపీ సిబ్బంది, వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామంలో జ్వరాలు తగ్గుముఖం పట్టేవరకు వైద్య శిబిరం కొనసాగించాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ వినోద్, సిబ్బంది జ్యోత్స్న, సరళ, జ్యోతి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి వాజ్‌పేయి ఎనలేని కృషి


వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కోదాడరూరల్ : భారత ప్రధాన మంత్రిగా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి ఎనలేని కృషి చేశారని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. వాజ్‌పేయి 6వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, యాదా రమేష్, నూనె సులోచన, ఓరుగంటి పురుషోత్తం, యరగాని రాధాకృష్ణ, వందనపు సురేష్, నాగేంద్రాచారి, విశ్వనాథ్, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, నాగేశ్వరరావు, జనార్దన్, యల్లేశ్వరరావు ఉన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడికి నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న ఐక్య సంఘాల నాయకులు

నేరేడుచర్ల : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసకాండను ఖండిస్తూ శుక్రవారం ఐక్య హిందూ సంఘాల ఆధ్వర్యంలో నేరేడుచర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా నల్లబ్యాడ్జీలు ధరించి ఫ్లెక్సీ ప్రదర్శించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా శ్రీలతారెడ్డి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పాల్వాయి రమేష్, వివిధ సంఘాల నాయకులు బాల వెంకటేశ్వర్లు, పత్తిపాటి విజయ్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ధనుంజయనాయుడు, చిలకమర్రి శ్రీను, తాళ్ల నరేందర్ రెడ్డి, కొణతం నాగిరెడ్డి, వీరవెల్లి శ్రీలత, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, నోముల మల్లేశం, మాశెట్టి మోహన్, సుబ్బారావు, రాము, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్‌రావు, లక్ష్మణ్, సతీష్, పుల్లయ్య, రాములు, శంకర్‌రెడ్డి, సురేష్, వెంకట్‌రెడ్డి, రామ్మూర్తి, పిచ్చిరెడ్డి, రాము, భరత్ ఉన్నారు.

అవార్డులు పొందడం అభినందనీయం


కోదాడరూరల్ : అవార్డులు పొందిన ఉద్యోగులు, సిబ్బందిని సన్మానిస్తున్న ఎర్నేని బాబు


మఠంపల్లి : తహసీల్దార్ మంగారాథోడ్‌ను సన్మానిస్తున్న ఏఎంసీ మాజీ డైరెక్టర్ అరుణ

కోదాడరూరల్ : కోదాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు, సిబ్బంది జిల్లా ఉత్తమ సేవా అవార్డులు పొందడం అభినందనీయమని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు అన్నారు. ఉత్తమ అవార్డులు పొందిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, బిల్ కలెక్టర్‌లు శివప్రసాద్, రంగాచారి, అనంతలక్ష్మి, స్వీపర్ నాగేశ్వరరావు, డ్రైవర్ మహబూబ్‌పాషాలను శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణారావు, పారా వెంకటేశ్వర్లు, వంటిపులి రమాశ్రీనివాస్, నెమ్మది దేవమణి, సింగారెడ్డి అనిల్‌రెడ్డి, ఖాజామొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ మంగారాథోడ్‌కు సన్మానం

మఠంపల్లి : ఉత్తమ అధికారి అవార్డు పొందిన తహసీల్దార్ మంగా రాథోడ్‌ను మఠంపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ పోతబత్తిని అరుణ శుక్రవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పోతబత్తిని శ్రీనివాస్, ఆర్ఐ జానీబాషా, జేపీ మోహనక్రిష్ణ, ఉపేందర్, అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.


మునగాల :తహసీల్దార్, ఏఎన్ఎంను సన్మానిస్తున్న గంధం సైదులు, సిబ్బంది

ఉత్తమ ఉద్యోగులకు..

మునగాల : జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్న తహసీల్దార్ వి.అంజనేయులు, రేపాల పీహెచ్‌సీ ఏఎన్ఎం మిట్టగణుపుల నర్సమ్మను శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనరాయణ, ఆర్ఐలు రామారావు, అజయ్, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠకు ఏర్పాట్లు పూర్తి


ఆలయం వద్ద ఏర్పాటు చేసిన యాగశాల

నేరేడుచర్ల : పట్టణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో శనివారం నుంచి సోమవారం వరకు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నారు. ఈమేరకు నిర్వాహకులు యాగశాల, హోమగుండాలతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవంలో భాగంగా వేద పండితులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, జొన్నబొట్ల కిశోర్‌శర్మలు వేద మంత్రోత్సవాల నడుమ శ్రీగణపతి సుబ్రమ్మణ్యేశ్వరస్వామి, నవగ్రహాలు, మాలికాపురోత్తమ సమేత అయ్యప్పస్వామి, కీర్తి ధ్వజస్తంభం ప్రతిష్ఠించనున్నారు. 19వ తేదీన విగ్రహాల ప్రతిష్ఠ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా, కొణతం గోపిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొనతం కృష్ణారెడ్డి- సంధ్య దంపతులు ఆలయ నిర్మాణానికి స్థలం విరాళంగా ఇచ్చారు.